**''మేం కట్నంకోసం ఆడపిల్ల తండ్రిని పీడించం శరత్‌గారూ! మీరెంత యివ్వగలిగితే అంతే యివ్వండి. అమ్మాయి అబ్బాయి యిష్టపడినపుడు మనం కట్నాల పేరుతో వాళ్లిద్దర్నీ దూరం చేస్తే వాళ్లని కని పెంచినందుకు పరిపూర్ణత ఏం ఉంటుంది చెప్పండి! అబ్బాయి మొన్న ఉత్తరం రాసాడు. పదిహేడో తారీఖుకి వస్తానన్నాడు. రాజమండ్రికి ట్రాన్స్‌ఫర్‌కోసం ప్రయత్నం చేస్తున్నాట్ట. తొంభైపాళ్లు అవుతుందనే అంటున్నాడు. కట్నం గురించి మిమ్మల్ని వత్తిడి చెయ్యొద్దని కూడా రాసాడు. ఒకే ఒక కొడుకు! వాడి మాటని మేమెందుకు కాదనాలి?''**

# గాడ్ ది శాడిస్ట్

## గోపరాజు రాధాకృష్ణ

ఒక పెళ్లికొడుకు తండ్రి మాట్లాడే తీరుకి వ్యతిరేకంగా మాట్లాడిన విఘ్నేశ్వరరావుగారి మాటలు చాలా ఆశ్చర్యాన్ని కలిగించాయి శరత్‌కి. నవ్వుతూ చెప్పారాయన.

''క్యాష్ రూపంలో ఓ పదిహేనువేలు యిస్తామండీ! వియ్యపరాలు, ఆడపడుచు కట్నాలు కలిపి వెయ్యి నూటపదహార్లు యిస్తాం విఘ్నేశ్వరరావుగారూ! మా పరిస్థితి మీకు తెలుసు. మా పెద్దలు ఆస్తిపాస్తులు మిగిల్చి వెళ్లలేదు'' శరత్ ప్రాధేయపడ్డాడు.

''అలాగే! నేనేమయినా కాదంటేగా!'' విఘ్నేశ్వరరావుగారు. సంబంధం కుదిరిపోయినట్టే!

''పెద్దలు, అనుభవజ్ఞులు మీరేం మాట్లాడరేమిటండీ?'' శరత్ తండ్రి మౌనాన్ని సహించలేక అడిగారు విఘ్నేశ్వరరావుగారు.

''వేరే ఏం లేదండీ! ఓ వారం రోజులుగా కొద్దిగా నుస్తీగా ఉంటోంది. కొంచెం మాట్లాడితే ఆయాసం వస్తుంది'' జవాబిచ్చారు శరత్ తండ్రి.

''మా ఊర్లో మంచి డాక్టర్ ఉన్నారు. నాకు బాగా తెలుసు. కావాలంటే మీతోబాటే వచ్చి...'' విఘ్నేశ్వరరావుగారి మాటలు పూర్తవకుండానే–

''అబ్బే! అవసరం లేదండీ! మళ్లీ మీకు శ్రమ కల్పించిన వాళ్లమౌతాం. మా ఊరు వెళ్లేటపుడు అలా హాస్పిటల్‌కెళ్లి చూపించుకుని వెళతాం రావుగారు'' శరత్ తండ్రి అన్నారు.

''సరే అయితే మీ యిష్టం'' విశ్వేశ్వరరావుగారు.

అనుకున్న సమయానికంటే ముందుగానే, అతి తక్కువ తర్జన భర్జనలతో తన కూతురి పెళ్లి కుదిరినందుకు చాలా సంతోషంగా ఉంది శరత్‌కి. ఓ సామాన్య గుమస్తా ఉద్యోగం చేస్తూ పెద్దల ఆస్తి ప్రమేయం లేకుండా తన స్వంత ఆర్జనతో కూతురి వివాహం జరుగుతుందంటే చాలా గర్వంగా కూడా ఉంది.

ఆడవాళ్లకి పెళ్లి గురించి సహజంగా ఉండే యింట్రెస్ట్‌తోనే ''తాంబూలాలకి ఎప్పుడొస్తారన్నయ్యగారూ?'' అడిగారు కాబోయే వియ్యపరాలు.

''కట్నం డబ్బు చూస్కుని ఓ మంచిరోజున అతి త్వరలోనే వస్తామండీ!'' జవాబిచ్చాడు శరత్– తలుపు ప్రక్క నుంచి అడిగిన వియ్యపరాలికి జవాబుగా.

''డబ్బుకేం తొందరలేదు''–విఘ్నేశ్వరరావుగారు.

''పెళ్ళిలో యిచ్చేది ముందుగానే యిచ్చేస్తాం అంతే?'' చెప్పాడు శరత్.

కుర్చీల్లోంచి లేచారిద్దరూ.

''భోజనాలు చేసి బయల్దేరుదురుగాని ఏకంగా'' అడిగారు విఘ్నేశ్వరరావుగారు.

''వద్దండీ! ప్లీజ్!! తాంబూలాలరోజున మీరు వద్దన్నా తిని వెడతాం. ఈ రోజుకు మమ్మల్ని వదిలెయ్యండి. ఏమనుకోకండి'' చెప్పాడు శరత్.

''పోనీ టిఫిన్ తీస్కోండి!'' విఘ్నేశ్వరరావుగారి భార్య– తలుపు చాటునుంచి.

''మమ్మల్ని మొహమాట పెట్టేస్తున్నారు మీరు!'' శరత్ తండ్రి.

''ఇందాక మీరిచ్చిన టిఫిన్ యింకా గొంతు కూడా దిగలా!'' శరత్ జోక్ చేసాడు.

టిఫిన్, కాఫీ కార్యక్రమం పూర్తయ్యింది.

చెయ్యితుడుచుకున్న జేబురుమాలు మడతపెట్టి జేబులో పెడుతూ–

''వస్తాం బావగారూ! వస్తాం అక్కయ్యగారూ!'' అని రెండు చేతులతోనూ నమస్కారం చేసాడు. ఎంతయినా ఆడపిల్ల తండ్రి కదా!

''వస్తాం విఘ్నేశ్వరరావుగారు! వస్తానమ్మా'' తనూ నమస్కారం చేసేసరికి–

''అరే! మంచివారే! పెద్దలు మీరుకూడా నమస్కారం చేస్తున్నారు'' అన్నారు విఘ్నేశ్వరరావుగారు.

శరత్, ఆయన తండ్రిలను సాగనంపడానికి బయటికొచ్చారు– విశ్వేశ్వరరావుగారు, భార్య, కూతురూ.

''వదిన ఫోటో పంపించండి!'' అడిగింది విఘ్నేశ్వరరావుగారి కూతురు.

''ఓ అలాగే తప్పకుండా'' ముందు తన తండ్రి ఎక్కిన తర్వాత తను రిక్షా ఎక్కుతూ అన్నాడు శరత్.

''జయదేవ్‌గారి హాస్పిటల్‌కి పోనియ్'' చెప్పి నిట్టూర్పు విడిచి వెనక్కి వాలాడు శరత్.

రిక్షా కదిలింది.

ఆలోచనల పరంపర......

ఇంటికెళ్లిన వెంటనే భార్యకి సంతృప్తికరమైన వార్తని, కూతురికి ఆనందదాయకమైన వార్తని చెప్పడానికి చాలా ఖంగారుగా ఉంది శరత్‌కి. అతని మనసు ఆనందడోలలో ఊగుతోంది. దేముడిదయవల్ల కూతురి వివాహం కుదిరిపోయింది. ఒకత్తే కూతురు. ఈ పెళ్లితో తన బాధ్యత తీరిపోతుంది. ఓ సాంప్రదాయకరమైన యింటికోడల్ని చేయగలిగాననే సంతృప్తి, ఆనందం తనకి మిగులుతుంది. అదే పదివేలు. పెద్దలు సంపాదించిన ఆస్తులు వారిసంతలేకపోయినా తన జీవితకాలం కష్టార్జితంతోనే కూతురి వివాహం చెయ్యకలిగాననే సంతృప్తి ముఖ్యంగా తనకి మిగులుతుంది. 'ఇప్పుడేం మురిగిందని పావనికి పెళ్లి' అని తండ్రి రెండుమూడుసార్లు అడ్డగించినా ప్రస్తుతం ఆయన కూడా సరే అన్నారు. అన్నీ కలిసొచ్చాయి. కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదని ఊరికే అంటారా? అంతా పావని అదృష్టం. పెళ్ళి కుదిరిందన్న విషయం పావనికి తెలిసిన మరుక్షణం ఎంత ఆనందంతో ఊప్పొంగిపోతుంది!!

రిక్షా ఆగింది.

తన ఆలోచనల నుంచి తేరుకున్నాడు శరత్.

ఎదురుగా ప్రసిద్ధిగాంచిన ఆసుపత్రి... సత్యవాణి హాస్పిటల్.

రిక్షావాడికి యివ్వవలసినదిచ్చి పంపించి, యిద్దరూ లోపలికి అడుగు పెట్టారు.

కారణం తెలీదుకానీ హాస్పిటల్ పెద్దంత రద్దీగా లేదు. డాక్టర్‌గార్ని ముందుగా కలిసి కన్సల్ట్ చెయ్యడానికి దోహదం చేసింది.

''డాక్టర్. జయదేవ్. ఎం.డి.''

తన టేబుల్‌కి ఎదురుగా ఉన్న రెండు కుర్చీల్లోనూ కూర్చోమన్నారాయన. అంత పెద్ద హోదాలో ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి కూర్చోమంటే వినమ్రతనంగా ఉన్నా–

''థాంక్స్'' అంటూ కూర్చున్నారు శరత్, అతని తండ్రి.

''ఏమిటి?'' అడిగారు జయదేవ్.

చెప్పసాగారు శరత్ తండ్రి.

''కడుపు నొప్పిగా ఉంటుందండి. కడుపులో విపరీతమైన వేడిగా ఉంటుంది. ఎక్కువగా మాట్లాడితే ఆయాసం. రాత్రి సమయాల్లో విపరీతమైన తలపోటుగా

ఉంటుంది డాక్టర్. బాధపెట్టినపుడు నిజంగా నరకం చవిచూస్తానంటే నమ్మండి. ఇదివరకు చాలా మందులు వాడానండి. కానీ తగ్గినట్టే తగ్గి మళ్లీ మామూలే...!''

జయదేవ్ తన పెన్ పైభాగాన్ని మదుటని రాస్తూ కాంపౌండర్‌ని పిల్చారు.కాంపౌండర్‌తో ఏదో ఇంగ్లీష్‌లో చెప్పి ''మిస్టర్ మీరు బయట ఓ అరగంట వేచి ఉండండి. పరీక్షల అనంతరం రోగ నిర్ణయం చేసి, మందులు రాస్తా'' శరత్‌తో అన్నారు.

''ఒకే! సర్''కృతజ్ఞతాపూర్వకరిగా అన్నాడు శరత్.

బయటి బల్లపై కూర్చున్నాడు శరత్.

తండ్రి పరీక్షల నిమిత్తం వేరేగదిలోకి తీస్కెళ్లబడ్డాడు.

సమయం గడుస్తోంది.

అర్థగంట అయినా యింకా రాలేదు. తన మనసు. కీడు శంకించింది.

తన ఆలోచనలని మరల్చాడు శరత్.

''మిస్టర్ శరత్ మిమ్మల్ని డాక్టర్ పిలుస్తున్నారు'' చెప్పాడు కాంపౌండర్.

తనులోపలికెళ్తుంటే బయటికొచ్చాడు తన తండ్రి.

చెప్పాడు డా. జయదేవ్–


''మిస్టర్ శరత్! నేను కాంపౌండర్లు చేసిన బ్లడ్ టెస్ట్‌లననుసరించి చేసిన ఎనాలసిస్‌ను బట్టి మీ నాన్నగారి రక్తంలో తెల్లరక్తకణాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. తెల్లరక్త కణాలు శరీరంలోని రక్తాన్ని ఆవరించే ప్రమాదం ఉంది''

సైన్స్ తెలియని శరత్‌కి జయదేవ్ చెప్పే మాటలు అర్థం కావడం లేదు.

శరత్‌ని వేరేగదిలోకి తీస్కెళ్లారు.

''అంటే ఏమిటి డాక్టర్?''

ఆత్రుతగా అడిగేడు శరత్.



''అయాం సారీ! చాలా విషాదకరమైన వార్త మీకు చెప్పాల్సొస్తోంది. మీ నాన్నగారికి బ్లడ్‌కేన్సర్... లుకేమియా... ఇంకో ఆర్నెల్లకన్నా ఎక్కువ బతకరు.'' అద్దాల కిటికీలోంచి బయటకి చూస్తూ అన్నారు జయదేవ్.

శరత్‌కి మొహంలో కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు.

అలా మంచునుండిపోయాడు స్తబ్దంగా ... ... స్థాణువులా ... ...

తన కాలికింద భూమి తిరుగుతున్నట్టనిపించింది.

హాస్పిటల్ యమకూపంలోకి జనాన్ని తీస్కొస్తున్నట్టుగా అనిపించింది.

వస్తున్న కన్నీటి బిందువులను జేబురుమాలుతో తుడుచుకుని చాలా అమాయకంగా, ఐదారేళ్ల ఓ చిన్న కుర్రాడు అడిగినట్టుగా రుద్ధ కంఠంతో ''దీనికి మందు లేదా డాక్టర్!'' అడిగాడు శరత్.

''ఉంది... కాన్సర్‌క్యూర్... కానీ అది రీసెర్చ్ సెంటర్ల కబంధ హస్తాల నుంచి బయటికి రావడం లేదు. ఒ-వేళ బయటికొస్తే... వచ్చిన తర్వాతి రోజే రీసెర్చి సెంటర్లు మూసెయ్యబడతాయి. ఎందరో కేన్సర్ సైంటిస్ట్‌లు ఉద్యోగాల్లేక రోడ్డున పడతారు.''

శరత్ వైపు తిరగకుండానే చెబుతున్నారు జయదేవ్.

''క్యాన్సర్ చాలా పెద్ద బిజినెస్. చాలా ఖరీదైన వ్యాధి. మధ్యతరగతి కుటుంబంలో రాకూడని వ్యాధి. ఒక వేళ వస్తే ఆ వ్యక్తి మన చెయ్యిదాటిపోయినట్టే. కేన్సర్ వస్తే తప్పకుండా మనిషిని కేన్సిల్ చేస్తుంది. శరీరంలో అవసరమయిన రక్తకణాల సంఖ్యని అనవసర రక్తకణాల సంఖ్య డామినేట్ చేస్తే అదే కేన్సర్! మానవుడు తన మేథస్సుతో చాలా ఎదిగి చంద్రమండలానికి వెళ్లి వచ్చినా స్వార్థంతో సాటి మానవుణ్ణే ఓ పురుగుకి బలియిస్తున్నాడు. అసలు కేన్సర్ కాదు భయంకరమైన వ్యాధి. మానవుడిలో పేరుకు పోయిన స్వార్థం కేన్సర్ కంటే భయంకరమైన వ్యాధి. పట్టుపట్టి మీరు వైద్యం చేయించాలంటే చేయించవచ్చు. ఓ యిరవై వేల దాకా ఖర్చవుతుంది. కానీ యిరవై వేలూ మీకు దండగే. యిలా అంటున్నానని మీరేమీ అనుకోవద్దు. దీజ్ ఆర్ ది ఫాక్ట్స్'' చెప్పింది పూర్తయినట్లు వెనక్కు చూసారు జయదేవ్.

కాని... శరత్ అక్కడ లేదు.

గేట్ దగ్గర ఆటో చప్పుడయ్యింది. దాన్లో వాళ్లిద్దరూ ...

జయదేవ్ ముఖంలో ఏ భావమూ లేదు.

* * * *

చిరు చీకట్లు కమ్ముతున్నాయి.

''ఏవండీ కుదుర్చుకొచ్చారా? మనం అనుకున్నంతకే వచ్చుకున్నారా? లేకపోతే యింకా పెంచేసారా? తాంబూలాలకి ఎప్పుడు రమ్మన్నారు? మావగార్ని డాక్టర్‌గారికి చూపించారా? ఏమన్నారు? మందులు రాసిచ్చారా?'' లోపలికి వస్తున్న శరత్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది శరత్ భార్య.

''నోర్మూయ్! వివరాలన్నీ తర్వాత...'' బట్టలు మార్చుకుని మంచం మీద నడుం వాలుస్తూ అన్నాడు శరత్. తండ్రి ముందుగానే పడుకున్నారు దగ్గి... దగ్గి.

తన తండ్రికి క్యాన్సరన్న విషయం తండ్రికిగాని, భార్యకి గానీ తెలియకూడదు.

భార్యకి గొడవంతా అగమ్యగోచరంగా ఉంది.

* * * *

మనసులో ఏదో ఎగోని.

ప్రతి సంవత్సరం కేన్సర్‌తో మరణిస్తున్న 3 లక్షల మందిలోనూ- త్వరలో తన తండ్రి కూడా ఒకడు కాబోతున్నాడు.

మనసులో ఏవో అస్పష్ట భావాల సంఘర్షణ.

మనిషికి కాన్సర్ గురించి అంతా తెలుసు. మందుని కూడా కనిపెట్టాడు. కాని అది బయటికి రావడానికి స్వార్థం అడ్డొస్తోంది. మందుని బయటికి విడుదల చేసి తన పొట్టని తాను కొట్టుకోలేని స్వార్థం.

విపరీతమైన డిప్రెషన్‌కి తట్టుకోలేదు తన మెంటాలిటీ.

ప్రతి చిన్న విషయాన్నీ సీరియస్‌గా తీస్కుంటుంది తన మనసు.

పిచ్చి పిచ్చి ఆలోచన్లు తన మస్తిష్కంలో తిరుగుతున్నాయి- పాండ్‌లో చేపల్లా.

చిన్నప్పట్నుంచీ తల్లిలేని లోటు తీర్చి తన చేతుల మీదుగా పెంచిన తండ్రికోసం తన సంపాదన ఖర్చు చెయ్యాలా?

చిన్నప్పట్నుంచీ అల్లారుముద్దుగా పెంచిన తండ్రిని దక్కించుకోవాలా?

తనకు జన్మనిచ్చిన తండ్రిని బ్రతికించుకోవాలా?

తను జన్మనిచ్చిన కూతురి వివాహం చెయ్యాలా?

ముసలి తండ్రిని బ్రతికించుకోవడానికి ఖర్చు చెయ్యాలా? రోగాన్ని దాచిపెట్టి చౌక మందులు వాడి చూస్తూ చూస్తూ తండ్రిని స్మశానానికి అర్పిస్తాడా?

కూతురి పెళ్లి ముఖ్యమా?

కాటికి కాళ్లు సాచిన తండ్రి జీవితం ముఖ్యమా?

తన మస్తిష్కాన్ని దొలిచేస్తున్నాయీ ఆలోచన్లు.

బయటి వాతావరణం చాలా చల్లగా ఉంది. అంత చల్లదనంలోనూ ఒళ్లంతా చెమట పట్టింది శరత్‌కి:

వేడి నిట్టూర్పులు... ...

ఇన్ని సమస్యల్ని తాను ఎదుర్కోలేదు.

తండ్రా?

కూతురా?

తండ్రిని ఓ కీటకానికి బలివ్వటమా?

కూతుర్ని ఓ యింటిదాన్ని చెయ్యటమా?

మళ్లీ ఆలోచన్లే... ...

ఇన్ని సమస్యల్ని ఎదుర్కోలేదు తన మెంటాలిటీ. క్రమంగా స్వాధీనం తప్పుతోంది. నిశ్శబ్దం అమితంగా భయపెట్టిందతన్ని.

మంచం మీంచి లేచి...

"హ హ హ హ! మా నాన్న కేన్సర్‌కి గురికావడానికి వీల్లేదు! మా నాన్న మరణంవల్ల నా కూతురి పెళ్ళి ఆగిపోవడానికి వీల్లేదు. అలా జరగదు... జరగడానికి వీల్లేదు... హ్హ హ్హ!

... ... ... ...

మీరే చెప్పండయ్యా! నేను సంపాదించిన సొమ్ము నా తండ్రి జబ్బు నయం చెయ్యడానికి ఖర్చుపెట్టనా? నా కూతురి వివాహం చేసి ఓ యింటిదాన్ని చెయ్యనా? చెప్పండి! చెప్పండయ్యా!!

కేన్సరా! నీకు జోహార్లు!!

కేన్సరా! వర్థిల్లా!!

మా నాన్న వచ్చిపోతాడు... మా నాన్న వస్తాడు... మా నాన్న పోతాడు...... హ్హ హ్హ హ్హ హ్హ!

మనిషి సెంటిమెంట్ మీద దేవుడు ఆడిన మెలోడ్రామా.

దేవుడా! నువ్వు సాడిస్ట్‌వి!!

దేవుడూ! నువ్వే సాడిస్ట్‌వి!!

గాడ్! యు ఆర్ ది రియల్ సాడిస్ట్!

ఏడుకొండలవాడా?!

ఏసుప్రభువా!?

అల్లా!!

మీ అందరికీ కోట్లకొలదీ వందనాలు.

కాన్సర్ కబంధ హస్తాల నుంచి జనాన్ని విముక్తం చెయ్యొద్దు. కేన్సర్‌కి మందు బయటికి రావడానికి మీలో ఎవరు కారణమైనా వారికి రెండు చేతులూ ఎత్తి నమస్కారం చేస్తాను.

(నా అభిమాన రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారికి నా యీ "గాడ్-ది సాడిస్ట్" కథ అంకితం. కథ రాయడంలో నాకు తోడ్పడిన అన్నయ్య శ్రీ గోపరాజు నారాయణరావు ఎం.ఏ.కి కృతజ్ఞతలు.)


# మంట • దురద • రక్తం కారడం
# మూల వ్యాధికి మొదటి లక్షణాలు.


## వెంటనే చికిత్సను మొదలెట్టండి.
## ఆపరేషన్ చేసే పరిస్థితిని రానియ్యకండి.

మూలవ్యాధి సాధారణంగా వచ్చే వ్యాధి. కాని అశ్రద్ధ చెయ్యడం వల్ల అది ముదిరిపోవచ్చు. అప్పుడిక ఆపరేషన్ చెయ్యవలసి రావచ్చు.

మూలవ్యాధికి ప్రభావంతో పనిచేసే చికిత్స, ప్రెపరేషన్-హెచ్★. దీన్ని విదేశాల్లోని ప్రముఖమైన డాక్టర్లు సిఫార్సు చేస్తారు.

ప్రెపరేషన్-హెచ్ ఔషధయుక్తమైన మలాము, అద్వితీయమైన ఫార్ములా— త్వరగా ఆ బాధ, దురదా నుంచి ఉపశమనం యిచ్చి, నిజానికిది వాపును తగ్గించి మొలలుగల కండరాలను ముడుచుకుపోయేలా చేస్తుంది. ప్రెపరేషన్-హెచ్, అక్కడ జారుడు చేసి, సుఖ విరోచనం అయ్యేలా చేస్తుంది.

15 గ్రా., 30 గ్రా. మరియు 50 గ్రా. ట్యూబుల్లో దొరుకుతుంది.




* Licensed user of TM: Geoffrey Manners & Co. Ltd.

GM-PH-84-TL